

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 10 నవంబర్ 2024 పేజీలు : 04


# ఇది పేదల ప్రభుత్వం

- చంద్రబాబు సుపరిపాలన : ఎమ్మెల్యే కాలవ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



పులికల్లు సిసి రోడ్డు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**డి.హీరేహాళ్, నవంబర్ 09 ప్రభాతవార్త:**

ఇది సీఎం చంద్రబాబు ప్రభుత్వం పేదల ప్రభుత్వం ప్రజలు ఎవరి పనులు వారు, ఎవరి వ్యాపారాలు వారు చేసుకుంటూ ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నామన్న తలంపు ఏడు ప్రతి ఒక్కరిలో వచ్చిందని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం డి.హీరేహాళ్ మండల పరిధిలోని పులికల్లు, మల్లికేత్తి, కాదలూరు గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కాలవ, తెదేపా జిల్లా ఉపధ్యక్షులు నాగల్లి రాజు, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, మండల బూత్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపిటిసి గంగాధరలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాదలూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల బలమైన పార్టీ అని దివంగత ముఖ్యమంత్రి మహానుభావుడు ఎన్టీ రామారావు సరైన మూహూర్తంలో తెదేపాను స్థాపించారని అందుకే పార్టీ బలమైన పునాధులతో నిర్మించబడిందన్నారు. ప్రజలు సీఎం చంద్రబాబు సుపరిపాలనకు అన్ని రంగాలందు అభివృద్ధి చెందుతున్నారని, అభివృద్ధికి అవసరమైన విజన్ను ఆయన సిద్దం చేశారని, మంత్రి లోకేష్ బాబు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు విదేశాల ఔత్సాహిక పారిశ్రామికవేత్తులతో సంప్రదించి ఆహ్వానించారని, పరిశ్రమల ఏర్పాటుతో ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

**కార్యకర్తలే పార్టీకి బలం బలగం**

తెలుగుదేశం పార్టీ బలం బలగం కార్యకర్తలేనని ఉపశమనం పొందకుండా ప్రజలతో మమేకమై కష్టించి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలని అప్పుడే ప్రజల్లో గౌరవం పెరుగుతుందని ఆయన కార్యకర్తలకు సూచించారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు తమ సొంత పనులు చేసుకుంటూ అదే సమయంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంకు ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు పనిచేసినప్పుడే తమ లక్ష్యాన్ని చేరుకోవడం సులభతరం అవుతుందని ఎమ్మెల్యే కాలవ చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాత్రింబవళ్ల నిద్రాహారాలు మాని పనిచేసిన కార్యకర్తలు, నాయకులు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ స్థాయిలో పనిచేయడం లేదని తాత్సారం, ఉపశమనం(రిలాక్స్) అలాంటి వాటికి దూరంగా ఉంటూ పనిచేస్తే ప్రజలు మనలను అభిమానిస్తారన్నారు. రాష్ట్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నంబర్ వన్ స్థానము నుండి కింది స్థాయికి వచ్చామని, తిరిగి ఆ స్థానాన్ని దక్కించుకోవడం కోసం చైన్ లింకులా మనమందరం కలిసి పనిచేసి ముందుకు సాగుదామని ఆయన కార్యకర్తలకు మనోధైర్యం కల్పించారు. డి.హీరేహాళ్ మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు వెంటనే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టి 15వేల మంది సభ్యులను చేర్పించి తిరిగి మొదటి స్థానంలో నిలిచి లక్ష్యాసాధన కోసం తక్షణం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని ఎమ్మెల్యే కాలవ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచాయితీరాజ్ శాఖ డిఈ సుధాకర్ నాయక్, ఏఈ సుధాకర్, తెదేపా నాయకుడు తిప్పేస్వామిలతో కలిసి పులికల్లు గ్రామంలో రూ.83లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు భూమిపూజ, మల్లికేత్తి గ్రామంలో తెదేపా మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తెదేపా నాయకుడు మర్రిస్వామి తదితరులతో కలిసి రూ.1.15కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం మల్లికేత్తి గ్రామంలో రూ.3.20కోట్ల నిధులతో చిన్న హగరిపై వంతెన నిర్మాణంకు మండల బూత్ కన్వీనర్, అభివేదకన్ సెక్షన్ స్ట్రక్షన్ కాంట్రాక్టర్ తిమ్మారెడ్డిలతో కలిసి భూమిపూజ చేశారు. మల్లికేత్తి గ్రామంలో ఎంపిటిసి భర్త గోవిందు తోపాటు 20మంది వైకాపా మద్దతుదారులు ఎమ్మెల్యే కాలవ సమక్షంలో తెలుగుదేశం కండువా వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్లికేతిలో గొర్రెల షెడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## రూ.కోటి విలువ చేసే

# భూమి కబ్జాకు రంగం సిద్ధం..!

- శివరామిరెడ్డి కాలనీలో గురుకులం పక్కన భూమిని శుభ్రం చేయించిన ఆక్రమణదారులు
- 50 సెంట్ల భూమిలో 25 సెంట్లను ఎక్సైజ్ శాఖకు కేటాయించిన రెవెన్యూ శాఖ
- శివరామిరెడ్డి కాలనీలో ఖాళీ స్థలం కనిపిస్తేచాలు గద్దల్లా వాలిపోతున్న ఆక్రమణదారులు
- కుప్పలు తెప్పలుగా బయటికొస్తున్న నకిలీ ఇంటిస్థలం పట్టాలు, పొజిషన్ సర్టిఫికేట్లు



ఖాళీ భూమిని కబ్జా చేసేందుకు ముళ్ల పొదలను శుభ్రం చేయించిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త**

నియోజకవర్గ కేంద్రంమైన ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల కోటి రూపాయలకు పైగానే విలువ చేసే రెవెన్యూశాఖకు చెందిన భూమిని కబ్జా చేసేందుకు రంగం సిద్ధమైంది. ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలతో నిండిపోయిన సదరు భూమిని కొన్ని రోజుల క్రితం కొందరు ఆక్రమణదారులు జేసీబీలు పెట్టి మరీ శుభ్రం చేయించి చదును చేయించారు. ఈ వ్యవహారం కొంత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే...

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక వైపున 2003లో అప్పటి ప్రభుత్వం రెవెన్యూశాఖ ద్వారా సర్వే నంబర్ 552/2లోని రాయచోటి వీరభద్రస్వామికు చెందిన భూమిని కొనగోలుచేసి వేలాది మంది పేదలకు పట్టాలివ్వగా శివరామిరెడ్డి కాలనీ ఏర్పాటైంది. కాలనీ చివరి భాగంలో సర్వే నంబర్ 556లో వంక పారుతుండగా అక్కడ గృహనిర్మాణాలకు భూమి అనువుగా లేదని అప్పటి రెవెన్యూ అధికారులు నిర్ధారించి వందలాది పట్టాలను రద్దు చేసి వారికి కాలనీలోని ఖాళీ ప్రదేశాల్లో పట్టాలు మార్చి ఇచ్చారు. ఈక్రమంలోనే పట్టాలు రద్దు చేసిన భూమిలో గురుకుల పాఠశాలకు 10 ఎకరాలకుపైగానే భూమి కేటాయించగా అక్కడ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకులం ఏర్పాటు అయింది. మిగిలిన భూమిలో కొంత భూమిని ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములకు కేటాయించగా అక్కడ రెండు గోదాముల నిర్మాణం కూడా జరిగింది. అక్కడే 3 ఎకరాల వరకు భూమిని ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు కేటాయించారు. ఇంకా అక్కడ 50 సెంట్లకుపైగా భూమి మిగలగా ఇటీవలి కాలంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం ఏర్పాటుకుగాను 25 సెంట్ల భూమిని కేటాయించారు. అయితే ఎక్సైజ్‌శాఖ అక్కడ ఇప్పటివరకు ఎలాంటి కట్టడాలు నిర్మించకుండా అలాగే వదిలేయడంతో కబ్జాదారుల కన్ను పడింది. గత నాలుగైదు రోజుల క్రితం ఎలాంటి నిర్మాణాలు లేక ఖాళీగా ఉన్న భూమిలో పెరిగిన ముళ్లచెట్లు, పిచ్చిమొక్కలను జేసీబీలు ఏర్పాటుచేసి శుభ్రం చేయించారు. కబ్జాదారుల కన్నుపడిన సదరు భూమి ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సెంటు 2 నుంచి 3 లక్షల రూపాయల వరకు ధర పలుకుతోందని సమాచారం. ఈ లెక్కన కోటి రూపాయలకు పైగానే విలువచేసే 50 సెంట్ల భూమిని కబ్జాచేసి ప్లాట్లుగా విభజించి అమాయకులకు విక్రయించి సొమ్ము చేసుకోవాలని కబ్జాదారులు ఆలోచించినట్లు తెలుస్తోంది. అదే క్రమంలో సదరు భూమిలో గతంలో రెవిన్యూ అధికారులు జారీ చేసినట్లు చూపించడానికి బోగస్ పేర్లతో నకిలీ పట్టాలు, పొజిషన్ సర్టిఫికేట్లను కూడా కబ్జాదారులు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా గతంలో కొందరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు ఇచ్చిన భూమిని కూడా కబ్జా చేయడానికి భూమిని శుభ్రంచేసి రాళ్ల పాతగా నాటి అధికారులు, ఐటీఐ కళాశాల అధికారులు స్పందించడంతో ఈ కబ్జా పర్వం మొగ్గ దశలోనే ఆగిపోయింది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ కబ్జా పర్వంపై రెవెన్యూ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

**శివరామిరెడ్డి కాలనీలో విచ్చలవిడిగా ఖాళీ స్థలాల కబ్జాలు:**

శివరామిరెడ్డి కాలనీ ఏర్పాటై 20 సంవత్సరాలు దాటిపోగా ఇప్పటికీ కాలనీలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా కబ్జాదారులు గద్దల్లా వాలిపోయి ఆ స్థలం మాదేనని సదరు స్థలాలకు దొంగ పట్టాలు, పొజిషన్ సర్టిఫికేట్లు సృష్టించి స్వాధీనం చేసుకొని ఆపై విక్రయించుకోవడం కొనసాగుతూ వస్తోంది. ఖాళీ స్థలాలకు గతంలో పనిచేసిన కొందరు రెవెన్యూ అధికారులు సొంత లాభం చూసుకొని అడ్డూ అదుపూ లేకుండా పట్టాలు రాసిచ్చినట్లు తెలుస్తోంది.

# వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే అక్రమ అరెస్టులు

- ఎన్నడూ లేని రీతిలో రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ నిర్వీర్యం - టిడిపి పోస్టులపైనా..దృష్టి సారించండి - డిఎస్పీని కోరిన అనంత, వైకాపా నేతలు



డిఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న అనంత

**అనంతపురం సిటీ, నవంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పరిస్థితితోపాటు ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే అక్రమంగా సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులును శనివారం అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీంలతోపాటు నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి నేతలు అత్యంత జిగుస్సాకరంగా వైసీపీ నేతలు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌పైన,వారి కుటుంబాలపైన సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిఎస్పీలను కోరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేస్తుండటమే కాకుండా వారి కుటుంబీకులకు కూడా సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. లాండ్ ఆర్డర్ కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ దానిని వదిలేసి కేవలం వైసీపీని టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి పనితీరును ప్రశ్నిస్తూ పరోక్షంగా సీఎం చంద్రబాబును విమర్శించారన్నారు. పాలనా వైఫల్యాలను పవన్ కళ్యాణ్ ఆరోపణలను డైవర్ట్ చేసేందుకు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలను ప్రశ్నిస్తే వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు దృష్టి సారించాలని, మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను నివారించాలని ఆయన సూచించారు. పోలీసులు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని కూటమి నేతలు కక్షసాధింపులకు పాల్పడితే ఎందాకైనా వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతా సోమవేఖర్‌రెడ్డి, శివారెడ్డి, సీనియర్ నేతలు నార్పల సత్యనారాయణరెడ్డి, ఫయాజ్, కార్పోరేటర్లు ఇషాక్, రహంతుల్లా, నాయకులు రాధకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రగవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ భేటి



రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సమావేశమై మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్న క్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో శనివారం రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. రాజ్‌భవన్‌కు వెళ్లిన మంత్రి పయ్యావుల కేశవ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బడ్జెట్ రూపకల్పన, ప్రభుత్వ ప్రాధాన్యతలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిను మంత్రి గవర్నర్‌కు వివరించారు. ఈ భేటీలో రాష్ట్ర ఆర్థికశాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అనంత నుంచి రెండు నామినేటెడ్ పోస్టులు

- ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా పూల నాగరాజు - అహుడా చైర్మన్‌గా టిసి వరుణ్

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శనివారం ప్రకటించిన రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు పదవులు దక్కాయి. అందులో ఒకటి జనసేనకు కాగా.. మరొకటి తెలుగుదేశం పార్టీకి దక్కింది. రాష్ట్రంలో రెండవ జాబితాలో బిజేపి వారికి ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కలేదు. అందులో అనంతపురం జిల్లాకు కూడా దక్కలేదని చెప్పవచ్చు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు దక్కినా శ్రీ సత్యసాయి జిల్లాకు ఒక్క పోస్టు కూడా దక్కలేదు అని చెప్పవచ్చు. అయితే ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుమెంబర్‌గా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు అవకాశం దక్కింది. శ్రీ సత్యసాయి జిల్లాకు ఈ విధంగా ప్రాధాన్యత ఇచ్చినట్లు అయ్యింది. అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షునిగా పని చేసిన టీసి వరుణ్‌కు అహుడా చైర్మన్‌గా అవకాశం కల్పించారు. టిసి వరుణ్ కుటుంబం జనసేన తరుపున, ప్రజా రాజ్యం తరపున ఎన్నికల బరిలో నుంచి పవన్‌కళ్యాణ్ కుటుంబానికి అండగా ఉంటూ వచ్చింది. గతంలో ఎన్నికల్లో పోటీ చేసి టిసి వరుణ్ కుటుంబం నష్టపోయింది. వైసీపీ హయాంలో బలిజ సామాజిక వర్గానికిచెందిన మహాలక్ష్మి శ్రీనివాస్‌కు అహుడా చైర్మన్ పోస్టు రాగ అదే సామాజిక వర్గానికి చెందిన టిసి వరుణ్‌కు ఇప్పుడు అహుడా చైర్మన్ పోస్ట్ దక్కడం విశేషం. అనంతపురం అర్బన్ నుంచి పలువురు టిడిపి, జనసేన, బిజెపి నేతలు నామినేటెడ్ పోస్టులు ఆశించి తీవ్ర నిరాశకు గురవుతున్న వారు కూడా ఉన్నారు. తమకు గుర్తించలేదని ఆందోళనకు గురవుతున్నారు.

**రాయదుర్గం నుంచి పూల నాగరాజుకు లక్కీ ఛాన్స్.**

అనంతపురం మాజీ జడ్పి చైర్మన్ పూల నా గరాజుకు అనంతపురం ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా అవకాశం దక్కింది. గుమ్మఘట్ట జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పని చేసిన పూల నాగరాజుకు ప్రస్తుతం కార్పోరేషన్ పదవి దక్కడం విశేషం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పోస్టులో రాయదుర్గం చెందిన మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డికి కార్పోరేషన్ పదవి లభించింది. మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గంలో ఇద్దరికీ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు లభించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులుతో గత ఎన్నికల్లో అంతర్గతంగా విబేదిస్తూ వచ్చిన దీపక్‌రెడ్డి, పూలనాగరాజుకు నామినేటెడ్ పోస్టులు లభించడం గమనించ దగ్గ విషయం. టిడిపి యువనేత, మంత్రి నారాలోకేస్, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మంచి సంబందాలు కొనసాగిస్తూ వచ్చారు. దీపక్‌రెడ్డితో పూల నాగరాజు మంచి సంబంధాలు ఉన్నాయి. నామినేటెడ్ పోస్టుల భర్తీతోరాయదుర్గం రాజకీయం రసవత్తరంగా మారింది. ఇదిలా ఉండగా టిడిపి నేతలు ఆలం నర్సనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జెఎల్.మురళీధర్, బుగ్గయ్య చౌదరి, బోరంపల్లి ఆంజినేయులు, విజయశ్రీ, దేవర్ల మురళీ,రాయల్ మురళీ, లాంటి పలువురు నాయకులు నామినేటెడ్ పోస్టుల కోసం ఎదురు చూస్తున్నారు.



పూల నాగరాజు



ఎంఎస్.రాజు

# అహుడా చైర్మన్‌గా టిసి వరుణ్‌కు అవకాశం



టిసి వరుణ్

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**

జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌ను అహుడా చైర్మన్‌గా ఎంపిక చేశారు. దాదాపు దశాబ్దకాలంగా పార్టీ జిల్లా అధ్యక్షునిగా పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన టిసి వరుణ్ సేవలను గుర్తించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అహుడా చైర్మన్‌గా టిసి వరుణ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సిఫారస్ చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో మొట్ట మొదట నామినేటెడ్ పదవిని జనసేన పార్టీ తరుపున టిసి వరుణ్‌కు దక్కడం పట్ల ఆ పార్టీ శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిసి వరుణ్‌కు పలువురు జనసేన పార్టీ నాయకులు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జనసేనాని పవన్‌కళ్యాణ్ ఆదేశానుసారం తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పార్టీకి అహుడా సంస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకొస్తానన్నారు.

**టిసి వరుణ్‌కు శుభాకాంక్షల వెల్లువ :**

అహుడా చైర్మన్‌గా ఎంపికైన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దుగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థిగా తన విజయానికి జనసేన పార్టీకి టిసి వరుణ్ చేసిన సేవలను తాను మర్చిపోలేనని వీటిని గుర్తించిన పార్టీ టిసి వరుణ్‌కు సముచిత స్థానం కల్పించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**బలిజలకు దక్కిన ప్రాధాన్యత అమోఘం :**

అనంతపురం ఉమ్మడి జిల్లాలో బలిజలకు ప్రాధాన్యత కల్పిస్తూ కూటమి ప్రభుత్వం జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌కు అహుడా చైర్మన్ పదవిని కట్టబెట్టడంతో బలిజలకు ప్రాధాన్యత దక్కిందని రాయలసీమ బలిజ మహా సంఘం అధ్యక్షులు మున్నానగర్ శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

అహుడా చైర్మన్‌గా ఎంపికైన టిసి వరుణ్‌కు జనసేన పార్టీ నాయకులు పవనిజం రాజు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీని అనంత జిల్లాలో ముందుండి నడిపించిన టిసి వరుణ్‌కు ఈ పదవి దక్కడం శుభ పరిణామన్నారు. ఇలాంటి మరిన్ని ఉన్నత పదవులు టిసి వరుణ్ అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.

# 20వేల ఉద్యోగాలు కల్పనే నా లక్ష్యం.

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 09 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 20వేల మందికి ఉద్యోగాల కల్పనే నా లక్ష్యం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శనివారం డిఎస్సీ కోచింగ్ ఏర్పాటు చేసి టెట్ క్యాలిఫై కావడానికి సహకరించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు టెట్ అభ్యర్థులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడినటువంటి ప్రాంతం కళ్యాణదుర్గం అని జిల్లా ఎమ్మెల్యేలు అందరం మంత్రి నారా లోకేష్‌ని కలిసి అనంత జిల్లాలో పోస్టులు ఎక్కువ పెంచే విధంగా చర్యలు చేపడుతామన్నారు. వైసిపి అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేని సీట్లు ప్రజలు తీర్పునిచ్చారని అది గమనించాలన్నారు. ప్రజలు గమనిస్తున్నారని జగన్ చేసిన తప్పిదాల వల్లే నేడు ఆంధ్రప్రదేశ్ తీవ్ర అన్యాయానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, రామ్మోహన్ చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ వైపి రమేష్, గోళ్ల రమేష్‌లు పాల్గొన్నారు.

# పిఎం సూర్యఘర్ పథకం అమలులో అనంత జిల్లాను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలి

- ప్రతి ఒక్క ఇంటిలో సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 9 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో అనంతపురం జిల్లాను దేశంలోనే నెంబర్-1 స్థానంలో నిలబెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు రోడ్డులోని ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్‌ఇ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లి యోజన ఎంతో మంచి పథకమని దీని ద్వారా రాయితీతో మీ ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకుని విద్యుత్ బిల్లు

మిగతా 4లో...

# డాబాలు, రెస్టారెంట్లలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ జగదీష్



అనంతపురం రూరల్ సబ్‌ఎడివిజన్ పరిధిలో డాబా, రెస్టారెంట్ల యజమానులకు సూచలను ఇస్తున్న డీఎస్పీ వెంకటేశ్వర్లు

**అనంతపురం, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి**

డాబాలు, రెస్టారెంట్లలో మద్యపానం నిషేధం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ జగదీష్ హెచ్చరించారు. శనివారం జిల్లాలోని 5 పోలీసు సబ్ డివిజన్ల పరిధిలో డీఎస్పీలు, సిఐల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాబాలు, రెస్టారెంట్ల యజమానులకు పలు సూచనలు జారీ చేశారు. డాబాలు, రెస్టారెంట్లలో ఎవరూ మద్యం సేవించరాదని అన్నారు. రసహస్యంగా మద్యం అక్రమంగా విక్రయించడం వంటి చర్యలు చేపట్టరాదని అన్నారు. డాబాలు, రెస్టారెంట్లు ఆయా పరిసరాలు స్పష్టంగా కన్పించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. డాబాలు, రెస్టారెంట్లలో మైనర్ బాలులలో పని చేయించడం పనిలో ఉంచుకోవడం చట్ట విరుద్ధమని అన్నారు. మద్యపాన నిషేధంపై ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

02ATP27_02ATP27.qxd 09-11-2024 PM 10:56 Page 1



## విద్యుత్ చార్జీలు తగ్గించాలని ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 09 ప్రభాతవార్త:**


విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెంచిన విద్యుత్‌చార్జీలు తగ్గించాలని నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు విద్యుత్‌సబ్‌స్టేషన్ ప్రాంగణంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాల ఎర్రిస్వామి మాట్లాడుతూ రెండు నాలుకల ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రూ.6,073కోట్ల భారాన్ని మోపిందని, మరో రూ.11,826కోట్ల భారాన్ని మోపబోతోందన్నారు. రెక్కాడితే డొక్కాడని సామాన్యుని పై ఈ భారాన్ని మోపడం ఎంతవరకు సబబన్నారు. ఎన్నికల ముందు ఒక చార్జీ కూడా కరెంటు బిల్లు పెంచనున్న ముఖ్యమంత్రి సర్దుబాటు పేరిట వెన్నుపోటు ముఖ్యమంత్రిగా ప్రజలు దియబడుతున్నారన్నారు. పెంచబోతున్న విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చల్లపల్లి వీరయ్యచౌదరి, ఫకృద్దీన్ సాబ్, కంబదూరడు మండల కన్వీనర్ ఈరన్న, మధుసూదన్, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ బోయ నాగరాజు, మైనార్టీ నాయకుడు కొలిమి దాదా, మాల ఈశ్వర్‌ప్రసాద్, కళ్యాణదుర్గం యువజన కాంగ్రెస్ అద్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని

**బ్రహ్మసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త**


నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

మండలంలోని గుడిపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు చిత్తప్ప అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని గ్రామానికి వెళ్లి చిత్తప్ప భౌతికకాయానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, టీడీపీ సీనియర్ నాయకులు పూలమాల వేసి పార్టీ జెండా కప్పి ఘన నివాలులు అర్పించారు. తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## నూతన ఎస్ఐని సన్మానించిన మండల వికలాంగుల సమాఖ్య నాయకులు

**బ్రహ్మసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త**


ఎస్ఐని సన్మానిస్తున్న మండల వికలాంగుల సమాఖ్య నాయకులు

మండల నూతన ఎస్ఐ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల వికలాంగుల సమాఖ్య నాయకులు ఆయను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు తెలియజేస్తూ.. ఏదైనా జీనైన్‌గా ఉంటే ఏ విషయం అయినా నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా మీకు న్యాయం చేస్తానని, మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఎప్పుడు కూడా మీకు ప్రోత్సాహం ఇస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల మండల సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన సదస్సు- ఎంపిడిఓ


ఉపాధి హామీ సిబ్బందితో ఎంపిడిఓ సమావేశం

**బ్రహ్మసముద్రం, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రం లో మండల పరిధి లోని కార్యాలయం లో జిల్లా కలెక్టర్, మండల్ నోడల్ అధికారి ఆదేశాల మేరకు ఎంపిడిఓ నందకిషోర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం సిబ్బందికి అవగాహన కల్పిస్తూ హార్టికల్చర్, కమ్యూనిటీ సోప్ పిట్స్, హౌసింగ్ సమస్యలపై సమావేశం నిర్వహిం చబడింది. పనులపై శ్రద్ధ చూపాలని రైతుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నాయి. ఫిర్యాదులు అందుతున్నాయని ఏవిధంగా తీసుకొన్నట్లైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తోందని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలో కిషోర్, ఎపిఓ రాజ్య లక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్‌లు యాఫ్ ఎలు పాల్గొన్నారు.

## సాయిబాబా హుండీ లెక్కింపు


సాయిబాబా ఆలయంలో హుండి లెక్కిస్తున్న సభ్యులు

**డి.హీరేహాళ్, నవంబర్ 09 ప్రభాతవార్త:**

రాయదుర్గం పట్టణంలో వెలసిన షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటి అధ్యక్షులు జయంతి రాధాకృష్ణ, ప్రధాన సభ్యులు నాయకుల బండి క్రిష్టప్పల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేశారు. శనివారం రాయదుర్గం పట్టణంలోని లక్ష్మీబజార్ లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు నాగరాజు, సభ్యులు బండి నాగరాజు తదితరులు సాయిబాబా హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. బాబా హుండీ లెక్కించగా రూ.2,08,190లు హుండీ ఆదాయం వచ్చిందని, ఈ డబ్బును స్వామివారి ఆలయ అభివృద్ధికి తదితర సేవా కార్యక్రమాలకు వినియోగించడం జరుగుతుందని ఆలయ కమిటి అధ్యక్షులు, సభ్యులు తెలిపారు.

**సేవలో తరించి మోక్షం పొందండి. బండి :** ఈ సందర్భంగా ఆలయ కమిటి ప్రధాన సభ్యులు మాట్లాడుతూ మానవులు ఎల్లప్పుడూ సంపాదనే ధ్యేయంగా కాకుండా అప్పుడప్పుడు దైవ సేవలో తరలించి మోక్షం పొందాలని ప్రధాన సభ్యులు బండి తెలిపారు. భగవంతుడు గురువుల రూపంలో మానవులకు భక్తి బోధనలు, పారాయణాలు చేస్తూ ముక్తిదామం చేరుకునేందుకు సులభతరం చేస్తారని, ఇది ప్రతి ఒక్కరూ గమనించాలని ఆయన తెలిపారు.

## శ్రీ వినాయక ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

**బెలుగుప్ప, నవంబర్ 9 ప్రభాతవార్త**


వినాయక మూల విరాట్

మండల కేంద్రంలో శ్రీ వినాయక ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ వేడుకల ను నిర్వహిస్తామని ఆ ఆలయానికి సంబంధించిన ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవ వేడుకలు ఆదివారం నుంచి 13 వరకు మహోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. వినాయక ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభాన్ని కేరళా రాష్ట్రానికి చెందిన మలయాల పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సర్వ మన్మోహన్ తంత్రిగారి అమృత హస్తాలతో ధ్వజస్తంభం ప్రతిష్ట జరుగుతుంది. ఈ విగ్రహ ప్రతిష్టను యజ్ఞ, యాగాలతో హోమాలు, పూజా కార్యక్రమాలు, గ్రామ పీడ పరిహార శాంతి పూజలు నిర్వహిస్తూ వారి అమృతహస్తాలతో నిర్వహించిన ఏ పవిత్ర కార్యక్రమమైనా ఆయా ప్రాంతాల సకల శుభాలు కలగజేయాలని ప్రఖ్యాతి పొంది లబ్ది ప్రతిష్టలైన మహా గణపతి ఉపాసకులు శ్రీవరసిద్ది వినాయకుని, కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన వినాయకుని బెలుగుప్ప వినాయకుడు 15వ శతాబ్దంలో విజయ నగర రాజులచే నిర్మించబడిన విగ్రహమని ఆలయ పండితులు పేర్కొన్నారు. ఆదివారం అష్టద్రవ మహాగణపతి హోమం, వాస్తు పూజ, సాయంకాలం వాస్తుబలి, వాస్తు హోమం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మహోత్సవానికి మండలంలోని భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఓటర్లు నమోదు కార్యక్రమం

**బెలుగుప్ప, నవంబర్ 9 ప్రభాతవార్త**


తహశీల్దారు పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలో ఉన్న గ్రామాలనం ఆదివారం స్పెషల్ డ్రైవ్‌తో ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహశీల్దారు షర్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. కొత్తగా ఓటరు నమోదు కార్యక్రమంలో ఫారం-6, ఫారం-7, ఫారం-8లలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని బిఎల్‌ఓలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో బిఎల్‌ఓలు క్షుణ్ణంగా పరిశీలించి కొత్త ఓటర్లను నమోదు చేయాలని, డెత్ అయిన వారిని తొలగించాలని బిఎల్‌ఓలకు తెలియజేశారు.

## 21వ అఖిల భారత పశుగణన తనిఖీ

**బెలుగుప్ప, నవంబర్ 9 ప్రభాతవార్త**


గేదెలను పరిశీలిస్తున్న అధికారులు

మండల పరిధిలో నర్సాపురం, ఎర్రగుడి, సీర్పి గ్రామాలలో మండల పశువైద్యాధికారి రమేష్, మేలు రక పశుజాతలను తనిఖీ చేశారు. ఈ జాతులలో వయస్సు తప్పకుండా సర్వే చేసి వివరాలను పొందు పర్చాలని ప్రతి గ్రామంలో పశువులు ఉన్న చోట రోజు 20 గృహాలను సర్వే చేసి వివరాలను పొందు పర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు, గ్రామ పశువైద్యాధికారులు ఎరిస్వామి, సుధాకర్‌లు పాల్గొన్నారు.

## టిసి వరుణ్‌కు అహుడా చైర్మన్ కేటాయించడం పట్ల హర్షం

**చిలమత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**

జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అహుడా చైర్మన్ పదవి కేటాయించడం పట్ల చిలమత్తూరు మండల జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కష్టపడి ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యకర్తలకు అండగా వుంటూ పార్టీ బలోపేతం కోసం టిసి వరుణ్ అహర్నిశలు కృషి చేశారన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్ రేస్‌లో వుండి పొత్తులో భాగంగా టిడిపికి ఎమ్మెల్యే టికెట్ వదులుకుని టిడిపి ఎమ్మెల్యే విజయం కొరకు టిసి వరుణ్ కష్టపడ్డారన్నారు. ఆయన సేవలను గుర్తించి అహుడా చైర్మన్‌గా ప్రకటించడం ఆనందంగా వుందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు చిలమత్తూరు మండల జనసేన నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## వైకాపా నుంచి తెదేపాలోకి చేరిక

**గుడిబండ, నవంబర్ 9 ప్రభాతవార్త**


వైకాపా కార్యకర్తలను తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని సింగేపల్లి గ్రామంలో పలువురు వైఎస్ఆర్‌సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ ఎంఎస్.రాజు, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎ మ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి సమక్షంలో సింగేపల్లి గ్రామానికి చెందిన వైకాపా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ క్రమంలో టిడిపిలో చేరిన వారు మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వంలో పరిపాలనను గాలికి వదిలి దోచుకోవడం, దాచుకోవడమే ధ్యేయంగా పని చేశారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధ, సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని కావున తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి తమ మద్దతును తెలుపుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, లాయర్ శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ లక్ష్మీనరసప్ప, కోంకల్లు రామాంజి, సర్పంచు జయమ్మ నరేంద్ర, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, వెంకటేష్, నజీర్, రవిస్వామి, రాజశేఖర్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవెంకటరమణస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

**హిందూపురం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీపేటా వెంకటరమణస్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అక్రమ మద్యం స్వాధీనం

**హిందూపురం టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**


అక్రమ మద్యం చూపుతున్న పోలీసులు

హిందూపురం ఎక్సైజ్ పోలీసుస్టేషన్ పరిధిలోని హిందూపురం పరిగి మండలాల్లో అక్రమ మద్యంపై దాడులు నిర్వహించి 6 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 184 కర్ణాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ లక్ష్మీదుర్గయ్య తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సునంద, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు



ఓటరు నమోదును పరిశీలిస్తున్న అధికారులు

**రాయదుర్గం రూరల్, నవంబర్ 09 ప్రభాతవార్త:**

నియోజకవర్గం లోని అన్ని పోలింగ్ కేంద్రంలో శనివారం ప్రత్యేక ఓటరు నమో దు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం నుండి సాయంకాలం 5గంటల వరకు ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద బిఎల్‌ఓలు ధరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని బిఎన్‌హళ్లి, 74 ఉడేగోళం పోలింగ్ కేంద్రాలల్లో జరుగుతున్న ఓటరు నమోదును తహసీల్దార్ నాగరాజు, ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ సుజాత పరిశీలించారు. కొత్త ఓటరు నమోదు కోసం ఫారం 6 దరఖాస్తులు 102, తొలింగపుల కోసం ఫారం 7 దరఖాస్తులు 27, చిరునామా, మార్పులు, సవరణల కోసం ఫారం 8 దరఖాస్తులు 40 దరఖాస్తులు వచ్చినట్లు ఎన్నికల డిప్యూటి తహసీల్దార్ సుజాత తెలిపారు. ఆదివారం కూడా ఈ కార్యక్రమం కొనసాగుతుందని, సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఘనంగా జాతీయ న్యాయసేవా దినోత్సవం


జాతీయ న్యాయసేవా దినోత్సవాన్ని జరుపుకుంటున్న న్యాయవాధులు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 09 ప్రభాతవార్త:**

పట్టణంలో హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయసే వాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివా రం కోర్టు ప్రాంగ ణంలో నేషనల్ లీగల్ సర్వీసెస్‌డే (జాతీయ న్యాయ సేవా దినోత్సవం)ను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా న్యాయవాధులు సి.తిప్పేస్వామి, టి.దాదాఖలందర్, హనుమంతరాయుడు, రమేష్ తదితరులు మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ గురించి ఆన్‌లైన్‌లో యూట్ లీంక్‌లలో రీటయినర్ లాయర్‌లు దాదాఖలెందర్ మరియు ముత్యాలప్ప, అనిల్‌పారా, లీగల్ వాలంటీర్లు చూపించారు.

## ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసాము-క్షమించండి

**కళ్యాణదుర్గం, నవంబర్ 9 ప్రభాతవార్త**


మీడియాతో మాట్లాడుతున్న శంకర్‌నాయక్

కళ్యాణదుర్గంలోని బళ్లారి రోడ్డులో తమ మిత్రుడు దినేష్‌కు బ్రాంధీషాపు లాటరీలో తగిలిందని, తన మిత్రులు మనోహర్ నాయుడు, లక్ష్మీనారాయణ చౌదరిలకు భాగం ఉందని, సహాయం చేయాలని కోరడంతో బ్రాంధీషాపు వద్దకు వెళ్లి అందోళన చేసామని, తెలిసీ తెలియకో ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మాట వాస్తవమేనని, స్నేహితుల కోసం అలా వ్యవరించిన తీరును అవగాహన చేసుకుని తాము ఎమ్మెల్యే పట్ల చేసింది తప్పేనని తెలుసుకుని క్షమాపణ చెబుతున్నట్లు శంకర్‌నాయక్ స్పష్టం చేసారు. శనివారం స్థానిక అర్ అండ్ బి అతిథిగృహంలో విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననను అందుకున్నారని అలాంటి నాయకుడు పట్ల తాము అనుచితంగా వ్యవహరించిన తీరును సమీక్షించుకుని తప్పును అంగీకరిస్తూ క్షమాపణ తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపిన వైఎస్ఆర్‌టిఎ



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన చెన్నకృష్ణారెడ్డి, ముహమ్మద్ యాసిన్‌లు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 09, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఈ నెల 11వ తేదిన శ్రీసత్యసాయి జిల్లా నుండి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకుంటున్న పి.విజయ్‌కుమార్, ఎస్.ముహమ్మద్ యాసిన్, టి.చెన్నకృష్ణరెడ్డిలకు వైఎస్ఆర్‌టిఎ వైఎస్ఆర్‌టిఎ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి వి రమణారెడ్డి మరియూ ఎం. ఇంద్ర ప్రసాద్, నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేస్తూ వృత్తినే దైవంగా బావించి పాఠశాలనే దేవాలయంగా అభివృద్ధి చేసి పని చేసిన ప్రతి చోట ఆయాగ్రామాల ప్రజలతో మమేకమై, సమాజాన్ని పాఠశాల అభివృద్ధిలో వారు భాగాస్వాములు చేశారని కొనియాడారు. కావున వైఎస్ఆర్‌టిఎ శ్రీసత్యసాయి జిల్లా శాఖ తరపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నామన్నారు.

## ఎపిఎస్ఎస్‌డిసి ద్వారా జర్మనీలో ఉద్యోగ అవకాశాలు

**పుట్టపర్తి, నవంబర్ 09, ప్రభాతవార్త**

జనరల్‌నర్సింగ్ మిడ్వైఫరి (జిఎన్‌ఎం), బిఎస్‌సి నర్సింగ్ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), ఓఎంసిఎపి,జియుఆర్ఎ పర్సనల్ ద్వారా జర్మన్ భాషలోశిక్షణ ఇచ్చి ఆ దేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు సంబంధిత అధికారులు ఓ ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండి జర్మనీలో పనిచేయుటకు సిద్ధంగా ఉండాలని, వారికి ఆరు నెలల పాటు గుంటూరులో జన్మర్ భాషలో ఎ1, ఎ2, బి1, బి2 స్థాయిలలో శిక్షన ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకు రూ.75 వేలు డిపాజిట్, భోజన వసతులకు చెల్లించాలని, అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లుకూడా సబ్మిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ట్రాన్స్లేషన్ రుజుము అభ్యర్థులు చెల్లించాలని, వీసా వచ్చిన తవాత క్యూర పర్సనల్ వారు అభ్యర్థులకు తిరిగి చెల్లిస్తారన్నారు. మొదటి సారి విజయవంతం కానీ సందర్భంగా రెండవ సారి తదుపరి ప్రయత్నాల కోసం చెల్లించే ఫీజులను తిరిగి చెల్లించడం జరగదన్నారు. ఎంపికైన అభ్యర్థుల యొక్క వీసా ఫీజు రాను పోను విమాన టికెట్లు క్యూర పర స్నల్ వారే చెల్లిస్తారన్నారు. అభ్యర్థులకు సుమారు 2,400 యూరోల నుండి 3,500 యూరోల వరకు లభిస్తుందని, భారత కరేన్సీలో సుమారు 2,33,000 నుండి 3,26,000 వరకు ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్ల కొరకు https://shorturl.at/XZ1Gr,skillinternational@apssdc.in కు ఈ మేయిల్ ద్వారా ఈ నెల 11వ తేదిలోపు పంపించాలన్నారు. శిక్షణా తరగతులు ఈ నెల 14వ తేది నుండి ప్రారంభమౌతాయని, మరిన్ని సందేహాలకు కాల్‌సెంటర్ నెంబర్ 9988853335 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

## ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను వియవంతం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎఐఎస్ఎఫ్ నాయకులు

**బుక్కపట్నం, నవంబర్ 09, ప్రభాతవార్త**

విజయనగరంలో ఈ నెల 27వ తేది నుండి 30వ తేది వరకు జరగబోయే ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం పుట్టపర్తి లోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం నందు వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి మల్లెల సాయి, గౌతం, కార్యవర్గ సభ్యులు హరి ప్రసాద్, ఎఐఎస్ఎఫ్ నాయకులు రవి, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## డాబాల్లో మద్యం అనుమతించం- డిఎస్పీ


డాబా యజమానులకు సూచినలు ఇస్తున్న డిఎస్పీ రవిబాబు

**కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 09 ప్రభాతవార్త:**

పట్టణ పరిసర ప్రాంతాల్లో ఉన్న డాబాల్లో మద్యంను అనుమతించబోమని కళ్యాణదుర్గం డిఎస్పీ పి.రవి బాబు, కళ్యాణదు ర్గం టౌన్ ఇన్‌స్పెక్టర్ వి.వెంకటరమణలు హెచ్చరించారు. శనివారం వారు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయం వద్ద డాబా యజమానులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు ఇచ్చారు. డాబాలలో మద్యం సేవించడం కానీ, మద్యం అనుమతించడం కానీ నెరమని పేర్కొన్నారు. డాబాలలోన్ల యేపాటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని కౌన్సిలింగ్ ఇచ్చారు. సదరు డాబాలలో సిసి కెమరాలు పెట్టుకోవాలని వారు సూచించారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**కంబదూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**

కంబదూరు మండలం రాళ్లఅనంతపురం గ్రామంలో ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు జరపగా ఒక వ్యక్తి వద్ద నుంచి 29 కర్ణాటక మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సునీల్‌కుమార్ మీడియాకు వెల్లడించారు. అతనిపై కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు ప్రజాపోరు యాత్ర



ప్రజా పోరు యాత్ర నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ నేతలు

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగర న్యూ కమిటీ ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని చిన్మయినగర్ దగ్గర ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. చిన్మయ నగర్, రామకృష్ణ కాలనీ, జెఎన్‌టియు మెయిన్ రోడ్డులో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ ఓబులు హాజరై మాట్లాడుతూ.. తూ కేంద్రంలో బిజెపి ఎన్‌డిపఎ పరిపాలన వల్ల నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరగడం జరిగింది. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించడానికి కేంద్రంలో ఉన్న బిజెపి, ఎన్‌డిపఎ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. పెట్రోలు డీజిల్ క్రూడాయిలు ధరలు అంతర్జాతీయంగా తగ్గినప్పటికీ దేశంలో పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గలేదు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగింది. వీటిని పక్కదారి పట్టించడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికలనే కొత్త పేరుతో దేశంలోని ప్రజలను మోసం చేయడానికి మరొక ఎత్తుగడ వేస్తూ ఉందన్నారు. ప్రజా స్వామ్య దేశంలో జమిలి ఎన్నికలు ఒకే దేశం ఒకే ఎన్నిక అనేది సాధ్యం కాని అంశము. ఒక రాష్ట్రంలో ఎన్నికలు ఐదు దఫాలుగా చేస్తూ ఉంటే దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎన్నికలు సాధ్యంగాని విషయం. కానీ ప్రభుత్వం జమిలి ఎన్నికలకే ముగ్గు చూపుతున్నది వెంటనే వాటిని ఉపసంహరించాలి. రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గత పాలకులు కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచినారు అని చెప్పడం జరిగింది. కానీ ఈ ఇప్పటి తెలుగు దేశం కూడా ప్రభుత్వం కూడా ట్రూ అఫ్‌చార్జీల పేరుతో దాదాపు 12వేల కోట్ల పైబడి ప్రజల మీద భారం వేయడానికి సిద్ధమైందన్నారు. వెంటనే వీటిని ఉపసంహరించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిరుద్యోగ సమస్యను నివారించాలి, ఇసుకను ఉచితంగా ఇవ్వడం మరింత వేగవంతం చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా క మిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, న్యూ కమిటీ కార్యదర్శి ఆర్‌వి.నాయుడు, కార్యవర్గ సభ్యులు ముర్తుజా, ఇర్ఫాన్, ఏటిఎం నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు చంద్రిక కాలనీ కమిటీ సభ్యులు శంకర్, నల్లప్ప, ప్రసాదు ప్రమీళ, సిద్దూ కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా జయరాం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**



జయరాం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం రి.నెం.31/17, యూనిట్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులుగా కటిక జయరాంను ఈ నెల 8న కడపలోన ఏర్పాటు చేసిన రాయలసీమ ప్రాంతీయ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు జి.రాంబాబు, ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జీ, సహాయ కార్యదర్శి యం.డి.జుల్ఫీ ఖర్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపామర్తి రంగారావు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా అడహక్ కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడమైంది. జిల్లా అధ్యక్షులుగా కటిక జయరాం, ప్రధాన కార్యదర్శిగా ముడే బొజ్జనాయక్, ఉపాధ్యక్షులుగా గంటుముక్కల కృష్ణ, కోశాధికారిగా శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీగా ఇబ్రహీం, ప్రచార కార్యదర్శిగా రమేష్‌నాయక్, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్వర, వెంకటరమణప్ప, ముత్యాలమ్మ, మల్లికార్జునలను రాష్ట్ర కమిటీ ఎంపిక చేసినట్లు నూతన జిల్లా అధ్యక్షులు జయరాం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ధరలు తగ్గించండి.. సిపిఎం పార్టీ నేతలు



ఇంటింటికి కరపత్రాలను పంచుతున్న సిపిఎం పార్టీ నేతలు

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా వనివారం 49వ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీ నగర్, ముత్యాలమ్మ కాలనీ, ఆర్‌కె నగర్, ఎస్‌సి కాలనీ, సిపిఎం కాలనీ, గౌరవ గార్డెన్‌లో ఇంటింటికి కరపత్రాలను పంచుతూ ప్రచార క్యాంపెయిన్ చేశారు. ఈ సంరద్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు సావిత్రి 1వ నగర కమిటీ కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న ప్రభుత్వం ధరలను అరికట్టడంలో విఫలం చెందిందని విమర్శించారు. చదువుకున్న యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు లేక కాంట్రాక్ట్ కార్మికులుగా తక్కువ వేతనాలతో జీవిస్తున్నారని వారికి చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరకడం లేదని తెలిపారు.

# ఎస్‌ఎల్‌టిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివానందరెడ్డి

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని సంహిత డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ (ఎస్‌ఎల్‌టిఏ) ఏపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనంతపురం జిల్లాకు చెందిన గాండ్లపర్తి శివానందరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఉపాధ్యక్షులుగా బి.నరసింహమూర్తి, కె.శచిదేవి, కార్యదర్శిగా నీలోఫర్ జాన్, ఆడిట్ కన్వీనర్‌గా ఎం.హరినాథ్, లీగల్ కమిటీ సభ్యులుగా ఎం.కర్రీ అన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సముచిత స్థానం కల్పించినందుకు అనంతపురం జిల్లా అధ్యక్షులు వై.ఆదిశేషయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ఆనందరెడ్డి, రవికుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. భాషా పండితుల సమస్యను పరిష్కరించాలని, 117 జిఓ రద్దు చేయాలని, ఐఆర్ ప్రకటించాలని పిఆర్సి కమిషన్‌ను పూర్తి స్థాయిలో నియమించాలని, ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు తెలుగు మాధ్యమంలో పరీక్షలు రాయడానికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# టమోటా రైతులకు వాతావరణ బీమా

**బుక్కరాయసముద్రం నవంబర్ 9 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండలం,శింగనమల మండల లో రబీలో టమోటా సాగుచేసిన రైతులకు వాతావరణ బీమా వర్తిస్తుందని ఉద్యానశాఖ అదికారి శైలజ అన్నారు. ఈ సందర్బంగ వారు విలేకర్లతో మాట్లడుతూ టమోటా పంట సాగు చేస్తున్న రైతులు ఈక్రాఫ్‌నమోదుతో పాటు ఎకరాకు 1600 ప్రకారం డిసెంబర్ 15తేదిలోపు చెల్లిస్తే పంట నష్టం జరిగినప్పుడు ఎకరాకు 32000 రూపాయలు బీమాను పొందవచ్చని తెలియజేయడమైనది. టమోట పంట సాగుకు బ్యాంకు రుణం తీసుకొని రైతులు ఆయా బ్యాంకుల్లో ప్రీమియం చెల్లించవచ్చ. పంట రుణం తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ లేదా రైతు సేవ కేంద్రంలో రైతు భూమి, వన్‌బి, ఆధార్, బ్యాంక్ అకౌంటు, పంటధ్రువీకరణ పత్రాలను సమర్పించి ప్రీమియం చెల్లించవచ్చు. పూర్తి వివరాలకు అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ కృష్ణ, సెల్ నంబర్ 9912275799 ను సంప్రదించాలన్నారు.

# ఎపిజిఈఏ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులు విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శిగా రమణకుమార్ ఏకగ్రీవం**



నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు

**అనంతపురం, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి**



విజయభాస్కర్‌రెడ్డి



జూపల్లి రమణకుమార్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్ వ ఉద్యోగుల సంఘం అనంతపురం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పాటిల్ విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శిగా జూపల్లి రమణకుమార్‌లు ఎన్నికయ్యారు. శనివారం అనంతపురం నగరంలోని ఉపాధ్యాయభవన్‌లో ఎపిజిఈఏ జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ధర్మాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఆస్కార్‌రావులుహాజరయ్యారు. ఈ సందర్భ ంగా జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోశాధికారిగా లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా వెంకటేశులు, గోవిందు, చంద్రకాంతరావు, జయరామిరెడ్డిలు, ఉప కార్యదర్శులుగా బాబు, సమీరఖాన్, గిరిధర్, సుధాకర్, కార్యనిర్వహక కార్యదర్శులుగా శ్రీనివాస్, బాబా నూరుద్దీన్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే నగర కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెద్దన్న, కార్యదర్శిగా జీలాన్‌బాషా, ఉపాధ్యక్షులుగా పార్థసారధి, వెంకట నారాయణ, అంజి, రాజునాయక్, ఉప కార్యదర్శులుగా రామాంజినేయులు, ఓబులపతిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా పాటిల్ విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శిగా జూపల్లి రమణకుమార్‌లు మాట్లాడుతూ ఓ వ్యక్తి సంఘం పేరు చెబుతూ అధికారులను మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తి తన సొంత ఎదుగుదల చూస్తున్నారని, దీంతో ఆయన్ను సంఘం నుంచి బహిష్కరించామని తెలిపారు. సూర్యనారాయణ అనే స్వార్థ పరుడిని క్రమ క్రమంగా అతని కుట్రలను పసిగట్టి సంఘానికి దూరం పెట్టామన్నారు. ప్రస్తుతం జిల్లాసమావేశం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎపిజిఈఏ కమిటీ కృషి చేస్తుందన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేలా పని చేస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ప్రతి ఒక్కరినీ, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వందల మంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన నాయకులను ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

# సిపిఎం మండల నూతన కమిటి ఎంపిక



సిపిఎం మండల నూతన కమిటి సభ్యలు

**బుక్కరాయసముద్రం నవంబర్ 9 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం సిపిఎం మండల నూతన కమిటి ఎంపిక చేయడమైనది. మండల కార్యదర్శిగా రుద్రాక్ష కుళ్ళాయప్ప ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు 14 మందిని కమిటి సభ్యలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నెల 4న 5వ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్బంగ మండల కార్యదర్శి కుళ్ళాయప్ప మాట్లడుతూ రాబోవు కాలంలో బుక్కరాయసముద్రం మండలంలో అన్ని గ్రామాల్లో సిపిఎం పార్టీని విస్తరించేందుకు రైతులు కూలీలు కార్మికులు పేదల సమస్యల కోసం నిరంతరంగా కీషి చేయాలని నిజాయితీతో నిబద్దతతో సిపిఎం పార్టీ విధానాలను అమలు చేయాలన్నారు. నూతన కమిటి సభ్యలు ఆర్.కుళ్ళాయప్ప మండల కార్యదర్శి, వి.శివారెడ్డి, డి.శ్రీనివాసులు, పి.పుల్లయ్య, పి.నాగరాజు, పి.చంటి, సి.నాగేంద్ర, కె.నెట్టికంటయ్య, టి.సంజీవరెడ్డి, వై.చెన్నప్ప, వై.నడిపక్క, ఎం.వెంకటలక్ష్మి, పి.వెంకట్‌కొండ, బి.హరికృష్ణ, ఎన్.వేణు గోపాల్ ను ఎన్నకోవడం జరిగిందన్నారు.

# వృద్దులకు ఇంటి వద్దకే నిత్యావసర సరుకులు

**శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త**



సరుకులు పంపిస్తున్న దృశ్యం

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నడవలేని వృద్దులకు మానవతా దృక్పతంతో నింటి వద్దకే వెళ్లి నిత్యావసర సరుకులు అందించాలని సూచనతో శనివారం చౌకధాన్యపు డీలర్లునడవలేని స్థితిలో మంచం మీద ఉన్న వృద్దులకు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ బియ్యం, సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు మసూద్ వలి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్.శంకర్‌నారాయణ పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించండి



బిఎల్‌ఓలతో మాట్లాడుతున్న తహశీల్దారు బ్రహ్మయ్య

**శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త**

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని తహశీల్దారు బ్రహ్మయ్య బిఎల్‌ఓలకు తెలిపారు. శనివారం మండల పరిధిలోని సలకం చెరువు, పెద్ద మట్ల గొంది, శింగనమల మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన ఇడిటి అభిబాతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఎల్‌ఓలందరూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపింగ్ బేస్ నవంబర్ 9, 10, నవంబర్ 23, 24 తేదీలలో ప్రతి ఒక్క బిఎల్‌ఓ మీ పోలింగ్ కేంద్రం వద్ద తప్పనిసరిగా ఉండి ఫారం 6, 7, 8 తీసుకోవాలన్నారు. మీ వద్ద ఉన్న ఓటరు లిస్ట్‌తో పోలింగ్ కేంద్రంలో తప్పక హాజరు కావాలన్నారు. గ్రామంలో కొత్తగా చేరిన ఎవరికి, వివాహం అయిన వారికి, మార్పులు చేర్పులు చేయాలని సూచించారు.

# టీమ్ ఏ జట్టు విజయం

**- ఏడిసీఏ ఇంఛార్జ్ సెక్రటరి భీమలింగారెడ్డి**

**అనంతపురం క్లాక్‌టవర్, నవంబర్9, ప్రభాతవార్త**

అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏసీఏ అండర్-16 స్టేట్ ప్రబబుల్స్ మ్యాచ్‌లు అనంతపురం క్రికెట్ గ్రౌండ్ నందు టీమ్ ఏ మరియు టీమ్ సీ జట్ల మధ్య జరిగింది. టీమ్ సి జట్టు 81.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 288 పరుగులు చేసింది. రాయలసీమ క్రికెట్ గ్రౌండ్‌లో టీమ్ డి మరియు టీమ్ బి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టీమ్ బి 110.5 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 326 పరుగులు చేశారు. టీమ్ డి 116.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 303 పరుగులు చేశారు. బ్యాటర్లు శశాంక్ రెడ్డి 85, జి.ఫణీంద్ర 67 పరుగులు చేశారు. మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఏడిసీఏ ఇంఛార్జ్ సెక్రటరీ భీమలింగారెడ్డి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ చైర్మన్ పి.విజయ్ కుమార్ సెలెక్టర్లు నాగార్జున తదితరులు మ్యాచ్‌లను విక్షించారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన డ్వామా పి.డి.



సనపలో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డ్వామా పిడి సలీం భాషా,అధికారులు

**ఆత్మకూరు నవంబర్ 09 ప్రభాతవార్త**

మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను శని వారం డ్వామా పి,డి సలీం భాషా పరిశీలించారు. మదిగుబ్బ, సనప, బి,యాలేరు గ్రామాల్లో పర్యటిస్తూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనబి, యాలేరులో జరుగుతున్న సీసీరోడ్లు నిర్మాణ పనులను, బి, యాలేరు చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనుల కూలీల హాజరు పట్టిని తనిఖీ చేశారు. సనప గ్రామంలో నిర్మిస్తున్న సిసి డ్రైన్‌ల ప్రగతిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సనపలో నిర్మాణంలో ఉన్న క్యాటిల్ షెడ్‌ను పరివీలించారు. మదిగుబ్బ గ్రామంలో గల పాఠశాలల్లో ఏర్పాటుచేసిన రూఫ్ లెవెల్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌ను పరిశీలించి బాగుందన్నీ, ఇదే పద్ధతిలో ప్రతిచోటనిర్మిస్తే భూగర్భ నీటి పరిమాణ ం పెరుగు తుందన్నారు. ఈ సందర్భంగా పిడి సలీం భాషా మాట్లా డుతూ రైతులందురూ గడ్డి పెంపక్కఉనకు ప్రభుత్వం ఇచ్చే పథకాన్ని ఉపయోగించుకోవాలని, ప్రతి రైతు అర్ధ ఎకరం వరకు గడ్డిపెంచుకొనే అవకాశం ఉందని, రెండు సంవత్సరాల వరకు వాటిని సంరక్షించే అవకాశం ఉందన్నారు. మండలంలో 2 కోట్ల 50 లక్షల రూపాయాలతో సిమెంట్ రోడ్లు, సిమెంట్ మురుగు కాలువ పనులు నిర్మాణం జరుగుతున్నాయన్నారు. అలాగే ఇతర అభి వృద్ధి పనుల కోసం రెండు కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు మంజూ రైన్నాయని పనుల కూడా జరుగుతున్నాయన్నారు. ఈ పనులన్ని డిసెంబర్ నెల లోపు పనులన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం అదేశించినదని పేర్కొన్నారు. పూర్తియిన పనులను సంక్రాంతి పండుగ లోపుల ప్రారంభోత్సవాలు చేసే విధంగా నిర్దేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మి నరసింహ, పి,ఆర్ ఇంజనీరు పార్థసారధి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఏపిఓ సుజాత, అధికారులు భాస్కర్, గురు లక్ష్మి, రామాంజినేయులు, శివ, రాజేంద్ర, సతీష్ పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న దృశ్యం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**

అక్రమంగా మద్యం తరలిస్తున్న తాడిమర్రి మండలం చిన్నకొండయ్యపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున, ఆదినారాయణ అనే ఇరువురు వ్యక్తులు మోటర్‌సైకిల్‌లో తరలిస్తున్న 30 మద్యం బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేరకు అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, అనంతపురం ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌ఐ కృష్ణారెడ్డిలు దాడులు నిర్వహించి నిందితులను అరెస్ట్ చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.

# హైమాస్ లైట్లుకు మరమత్తులు చేయిస్తున్న అధికారులు

**- ఎమ్మెల్యే పరిటాల సునీత చోరవతో కదిలిన అధికారులు.**

**- ఎమ్మెల్యేకు ధన్యవాదాములు తెలిపిన రాచానపల్లి,కొడిమి గ్రామాల ప్రజలు.**



రాచానపల్లి సమీపంలో గల హైమాస్ లైట్లుకు మరమత్తులు చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,నవంబర్09 ప్రభాతవార్త:**

అనంత నగరం నుంచి ఉరవకొండ, బళ్ళారి పోవు జాతీయ రహదారి అనంత రూరల్ రాచానపల్లి, కొడిమి సమీపంలో రోడ్డు మధ్యలో ఉన్న హైమాస్ లైట్లు గత నాలుగు సంవత్సరాలుగా వెలడంలేదని, ఈ లైట్లు వెలగకపోవడంతో వాహనదారులు రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనడంతో పాటు అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కావున రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హైవే కాంట్రాక్టర్స్ తోను, అదే విధంగా అధికారులతో మాట్లాడి హైమాస్ లైట్లును రిపేరి చేయించి లైట్స్ వెలిగేలా చర్యలు తీసుకోవాలని రాచానపల్లి, కొడిమి గ్రామాల ప్రజలుగా విజ్ఞప్తి చేయడంతో ఎమ్మెల్యే పరిటాల సునీత చోరవ తీసుకుని హైవే కాంట్రాక్టర్స్ తోను, అదే విధంగా అధికారులతో మాట్లాడంతో అధికారులు కదలి హైమాస్ లైట్లుకు మరమత్తులు నిర్వహిస్తున్నారు. హైమాస్ లైట్లుకు మరమత్తులు చేతుండంతో సోమవారం నుంచి లైట్లు పడతాయని తెలియడంతో రాచానపల్లి, కొడిమి గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ధన్యవాదాములు తెలియజేశారు.

# రెండు లారీలు ఢీ.. డ్రైవర్‌కు గాయాలు

**శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త**



ప్రమాదానికి గురైన ట్యాంకర్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ

మండల పరిధిలోని నాయనపల్లి క్రాస్ సమీపంలో రెండు లారీలు ఎదురెదురుగా ఢీ కొన్నట్లు శింగనమల ఎస్ఐ శరత్ చంద్ర తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు అనంతపురం నుంచి వస్తున్న లారీని తాడిపత్రి నుంచి వస్తున్నలారీ ఎదురెదురుగా ఢీ కొనడంతో ట్యాంకర్ డ్రైవర్ కాలి మడిమకు స్వల్ప గాయాలు అయినట్లు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఆటంకం లేకుండా వెంటనే జేసిబి సహాయంతో రూట్‌క్లికర్ చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అక్రమ మద్యంను పట్టుకున్న పోలీసులు

**ఆత్మకూరు నవంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మదిగుబ్బ గ్రామంలో అక్రమంగా మద్యం కల్గివున్న వ్యక్తిని ఆత్మకూరు ఎస్ఐ లక్ష్మీనారాయణ శనివారం పట్టుకన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఉన్నతాధికారులు అదేశాల మేరకు మదిగుబ్బ గ్రామాంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహిస్తూండగా పోతన్న అనే వ్యక్తి ఇంటిలో అ క్రమంగా 40 లిక్కర్ బాటిల్ కల్గి ఉండి, వాటిని అధిక ధరలకు అమ్ముతూ డబ్బులు సంపాధిస్తున్నాడని తెలిపారు. అక్రమంగా మద్యం కల్గి ఉన్నాడనే నేపద్యంతో పోతన్నను స్థానిక ఎస్ఐ లక్ష్మీనారాయణ పట్టుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులు పేరట అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటూ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను పంచాయితీ అధికారులు స్వాధీనం చేసుకోవాలి

**- గత మూడు సంవత్సరాలు ఉచితంగా మంచినీరు అందించిన గ్రామ సర్పంచ్**

**- మంచి నీరు అందించాలి ఎస్సీకాలనీ,బిఎన్ఆర్ కాలనీ ప్రజలు**

**అనంతపురం రూరల్, నవంబర్ 09 ప్రభాతవార్త:**



బిఎన్ఆర్ కాలనీ సమీపంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి మినరల్ వాటర్ ప్లాంట్

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ బిఎన్ఆర్ కాలనీ సమీపంలో గల మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామ పంచాయితీ అధికారులు స్వాధినం చేసుకునే విధంగా చర్యలు తీసుకుని మాకు మంచి నీరు అందించాలని ఎస్సీ కాలనీ, బిఎన్ ఆర్ కాలనీల ప్రజలు మండల అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ బిఎన్ఆర్ కాలనీ సమీపంలో తన స్వంత ఖర్చులతో మంచినీరు అందించడం కోసం దాదాపుగా రూ.10లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ఉచితంగా బిఎన్ఆర్ కాలనీ, ఎస్సీకాలనీలో నివాసించే ప్రజల అందరికి మంచినీరు అందించడం జరిగిందని కాని మొన్న జరిగిన ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడంతో గ్రామంలో కొంతమంది టిడిపి నాయకులు సర్పంచ్ చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డు పడడమే కాకుండా ఆయన చేసిన పనులకు బిల్లులు కాకుండా చేయడం జరుగుతుండంతో ఆయన ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను కోనసాగించడానికి ఇబ్బందులు పడుతున్నాని ఇక నేను మీకు మంచినీరు అందించాలేనని తెలపడం జరుగుతుందని కావున సర్పంచ్ అంజినేయులు యాదవ్ కాలనీలా ప్రజల మంచికోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను పంచాయితీ అధికారులు స్వాధినం చేసుకుని వాటర్ ప్లాంట్‌లో చెడిపోయిన పరికరాలకు మరమత్తులు చేయించి ఎస్సీకాలనీకి, బిఎన్ఆర్‌కాలనీకి మంచినీరు అందించే విధంగా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులుగా కోరుతున్నామన్నారు.

# వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,నవంబర్09ప్రభాతవార్త:**

అనుకోకుండా వచ్చిన వరదలకు తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు జపానందస్వామి దాతృత్వంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు భారీ వర్షాల ప్రభావిత ప్రాంతమైన అనంత రూరల్ మండలం అనంత రూరల్ పంచాయితీలోని 207 కుటుంబాల వరద బాధితులకు గ్రామ సర్పంచ్ ఉదయ్‌శంకర్‌తో కలసి నిత్యవసర సరుకులు ఒక్కో కుటుంబానికి 25 కేజీ బియ్యం, కిలో కంది బెళ్లు, ఒక ప్యాకెట్ పామోలిన్, 2 కిలోలు ఉల్లిడగ్గలు, 2కిలోలు బంగాళా దుంపలు చోప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీధర్‌రావు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సుంకలమ్మ విగ్రహ ప్రతిష్ట చేసిన వడ్డే లక్ష్మి శ్రీనివాసులు దంపతులు



సుంకలమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్న వడ్డే లక్ష్మి శ్రీనివాసులు దంపతులు

**అనంతపురం రూరల్,నవంబర్09ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ నందమూరి నగర్‌లో సుంకలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం వడ్డే లక్ష్మి శ్రీనివాసులు దంపతులు, వారి కుటుంబ సభ్యులతో కలసి నిర్వహించి అమ్మవారి విగ్రహంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వడ్డే లక్ష్మి శ్రీనివాసులు దంపతులు మాట్లా డుతూ మా ఇంటీ వేలల్పు అయిన సుంకలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం, హోమంను మా కుటుంబ సభ్యులు, బందువులు, కాలనీలోని ప్రజలందరితో కలసి అమ్మవారి దయతో దిగ్విజయంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆ అమ్మవారి చలని చూపు, దయ, కృపతో ప్రజలందరిని చల్లగా చూడాలని కోరుతూ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.

# ఈ నెల 16న మాదిగల ఆత్మీయ సదస్సు



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంఇఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**

నవంబర్ 16న ఉదయం 10 గంటలకు అనంతపురం నగరంలోని లలిత కళాపరిషత్‌లో అనంతపురం ఉమ్మడి జిల్లా మ ఆదిగల ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నాం. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం అనంతపురం నగరంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ ఉద్యోగుల సమాఖ్యజాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అవుతుందని విశ్వసిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెపి.నగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యలమకూరు అశోక్, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు బండారు నాగేంద్ర, హనుమంతరావు, జిల్లా కార్యదర్శి సురేంద్ర, సురేష్, బాల నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I. KOLIMI SHAIK MAHABOOB BASHA (OLD NAME) S/o SHAIK MAHABOOB Peeran. D.NO 15-240/4, Darga steet, kutagulla, Kadiri 515591 ANANTHAPURAM (DIST) ANDHRA PRADESH. CHANGING MYNAME FROM KOLIMI SHAIK MAHABOOB BASHA (OLD NAME) TO **SHAIK MAHABOOB BASHA** (NEW NAME) Aadhaar number 5490 1243 1286 HENCE FORTH I AM BEING CALLED AS **SHAIK MAHABOOB BASHA** FOR ALL PURPOSES

**CHANGE OF NAME**

I. SHAIK SUMAIAH MUBEEN TAJ (OLD NAME) W/o SHAIK MAHABOOB BASHA. D.NO. 15-240-4, Darga steet, kutagulla, Kadiri 515591, SRi Sathya Sai (DIST) ANDHRA PRADESH. CHANGING MY NAME FROM SHAIK SUMAIAH MUBEEN TAJ (OLD NAME) TO **SHAIK MUBEEN TAJ** (NEW NAME)Aadhaar number 7037 1826 5935 HENCE FORTH I AM BEING CALLED AS **SHAIK MUBEEN TAj** FOR ALL PURPOSES

04ATP13_04ATP13.qxd 09-11-2024 PM 10:58 Page 1



# సోలార్ పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన

### సోలార్ హబ్‌గా మడకశిర- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ




స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ ఆర్డీఓ, మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర నవంబర్ 09 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని బుళ్ళసముద్రం, హరేసముద్రం, కల్లుమర్రి పంచాయతీల పరిధిలో 10 వేల ఎకరాలలో సోలార్ పార్క్ ఏర్పాటుకోసం శనివారం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, ఆర్డీఓ ఆనంద్‌కుమార్‌లు భూమిని పరిశీలించారు. రైతులు ప్రతి ఏటా పంటలు అతివృష్టి కారణంగానో అనావృష్టి కారణంగానో పంటలు దెబ్బతిని నష్టపోతున్న రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే ఎం ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు చొరవ తీసుకొని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దృష్టి కి తీసకెళ్లగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సోలార్ పార్క్ ఏర్పాటుకు చేయడానికి హామీ ఇవ్వడంతో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలు భూములను పరిశీలించారు. సోలార్ పార్క్ కోసం భూములు ఇచ్చిన రైతులకు సంవత్సరానికి ఎకరాకు రూపాయలు 31 వేలు లీజుగా అందిస్తామని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఐదు శాతం పెంపుతో చెల్లించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ ఇంజనీర్ శివశంకర్, బీజేపి చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణమూర్తి, మాజీ జడ్పిటీసి పాండురంగప్ప,మండల కన్ వీనర్ లక్ష్మీనారాయణ,క్లస్టర్ ఇంఛార్జ్ నాగరాజు, మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి, ఐటిడిపి తాలూకా అధ్యక్షుడు కాంతరాజు, శ్రీనివాసులు, నాగేపల్లి సురేష్, మాజీ సర్పంచ్ జైపాల్, రఘురాం, మండల అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయండి - ఎమ్మెల్యే



సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**రామగిరి, నవంబర్ 9 (ప్రభాతవార్త)** రాప్తాడు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్నిమ రింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. తననస్వగ్రామం రామగిరిమండలం వెంకటా పురంలో సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులతో దగ్గరుండి సభ్యత్వ నమోదును చేయించారు. ఈసందర్భంగా ఆమె పార్టీనాయకులకు, కార్యకర్తల కు పలు సూచనలు చేశారు. తెలుగు దేశంపార్టీ సభ్యత్వనమోదు చేయించ కోవడం వలన కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. ఇప్పటికే మనకు ఓటు వేసిన వారి వద్దకు వెళ్లి టిడిపి చేస్తున్న కార్యక్ర మాల గురించి వివరించాలన్నారు. అలాగే సభ్యత్వ నమోదు తీసుకుంటే 5 లక్షల వరకు బీమా సౌకర్యం, ఎవరైనా అనుకోకుండా మరణిస్తే మట్టి ఖర్చులకు పదివేలు, కుటుంబ పెద్దకు ఇబ్బంది కలిగితే వారి పిల్లల చదువు, ఉద్యోగాల బాధ్యత ఎన్టీఆర్ ట్రస్ట్ తీసుకుంటుందన్న అంశాల గురించి వివరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త అంటే సమాజంలో ఒక గౌరవం ఉంటుందన్నారు. మనం అనుకున్న లక్ష్యం చేసుకొనే విధంగా సభ్యత్వ నమోదులో ముందుగ్గా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని సునీత అన్నారు.

# హిందూపురంలో త్వరలో కమాండ్ కంట్రోల్ రూమ్

### - 3 వేల సిసి కెమెరాలు - రాత్రిపూట డ్రోన్ కెమెరాలతో నిఘా - జిల్లా ఎస్‌పి రత్న



మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి రత్న

**హిందూపురం, నవంబర్ 9 (ప్రభాతవార్త)** సత్యసాయి జిల్లాలో అతిపెద్ద పట్టణమైన హిందూపురంలో ప్రభుత్వం - ప్రజల భాగస్వామ్యంతో త్వరలో కమాండ్ సబ్ కంట్రోల్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ రత్న వెల్లడించారు. శనివారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ గత నెలలో చిలమత్తూరు మండలంలో జరిగిన గ్యాంగ్‌రేప్ అనంతరం నేరాల నియంత్రణపై ప్రత్యేక ఫోకస్ పెట్టామన్నారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 3 వేల సిసి కెమెరాలను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కంట్రోల్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం పరిశీలనలో వుందన్నారు. అంతేకాకుండా పట్టణంలో రాత్రిపూట నేరాల ముందస్తు నియంత్రణ కోసం రెండు డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. నైట్‌వాచ్ చేసే పోలీసులకు అనుమానితుల సంచారం, గంజాయి వినియోగం తదితర వాటి నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. చిలమత్తూరు మండలంలో గ్యాంగ్‌రేప్ విచారణలో ఇంకా రెండు రిపోర్టు రావాల్సి వుందన్నారు. గంజాయి రవాణా అరికట్టేందుకు చెక్‌పోస్టుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అన్ని పోలీసుస్టేషన్లలో అధికారులతో సమీక్ష చేశామని క్రైమ్ కంట్రోల్‌కు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. శాంతిభద్రతల కోసం పనిచేయాల్సిన పోలీసులే కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని సహించమని అందుకే ఇటీవల ఆరుగురు పోలీసులపై చర్యలు తీసుకున్నామన్నారు. పోలీసులకు కేటాయించిన స్థలం, ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకున్న వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి మహేష్, సిఐలు రాజగోపాలనాయుడు, ఆంజనేయులు, కరీం, జనార్ధన్ పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

### - మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 09, (ప్రభాతవార్త)** దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీల్లో లేనివిధంగా టిడిపి లో క్రియాశీలక కార్యకర్తలను ఎల్లప్పుడూ తగిన గుర్తింపు వుంటుందని మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి పేర్కొన్నా రు. పుట్టపర్తి టిడిపి కార్యాలయంలో శనివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై మాజీ మంత్రి పల్లె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం టిడిపికి కంచు కోటగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ టిడిపి సభ్యత్వ నమోదు లో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. పల్లె సింధూర గెలుపు వెనక ప్రతి కార్యకర్తల కష్టం వుందన్నారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరారు. నూతన సభ్యత్వ విధానంలో సభ్యత్వం చేసుకున్న వారికి, 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షలు రూపాయలు ప్రమాద బీమా వరిస్తుందని పల్లె తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అభిమానులకు సామాజికవర్గాలకు పార్టీ సభ్యత్వ నమోదు పై అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వాన్ని వేగంతం చేసిన వెంగళమ్మ చెరువు పెడబల్లి, పుట్టపర్తి మండల టిడిపి నాయకులను మాజీమంత్రి అభినందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్న తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు.పార్టీ సభ్యత్వాల్లో ఏమాత్రం వెనక పడకుండా పుట్టపర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పుట్టపర్తి, బుక్కపట్నం, పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెస్త కార్పోరేషన్ ఉన్నట్లా..? లేనట్లా..?

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** గత వైసీపీ ప్రభుత్వం, రాష్ట్ర చరిత్రలోనే మొట్టమొదటి బెస్త కులాన్ని గుర్తించి, బెస్తకార్పోరేషన్ ఏర్పాటు చేసింది. రాష్ట్ర జనాభాలో 17 శాతం కలిగి, 14 ఉపకులాలుగా ఉన్న గంగపుత్రులకు, ఆరు అభివృద్ధి సంక్షేమ కార్పోరేషన్లు ఏర్పాటు చేసి, తద్వారా ఆరు మంది చైర్మన్లు, 72 మంది డైరెక్టర్లను నియమించింది. వీటితోపాటు ఒక రాజ్యసభ సీటు, ఐదు మంది ఎమ్మెల్యేలు, ఒక మినిస్టర్ పదవి ఇచ్చి స్వాతంత్ర్యానంతరం రాజకీయంగా అగ్ర పీఠం వేసిందన్నారు. నేడు కూటమి ప్రభత్వం తన రెండు జాబితాలో కేవలం అగ్ని కుల క్షత్రియ, వన్యకుల క్షత్రియ కార్పోరేషన్లు మాత్రమే ప్రకటించింది. వన్యకుల క్షత్రియ చిత్తూరు జిల్లాలో గల కుప్పం శ్రీకాళహస్తి నియోజకవర్గాలకు మాత్రమే పరిమితం అగ్నికుల క్షత్రియ కేవలం కృష్ణ, గుంటూరు జిల్లాలకు మాత్రమే పరిమితం. బెస్త క ఉలం రాయలసీమ ఉమ్మడి నాలుగు జిల్లాలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్నారు. అయినా బెస్త కార్పోరేషన్ మొదటి జాబితాలో ప్రకటించకపోవడం దురదృష్ట. కావున వెంటనే బెస్తకార్పోరేషన్ ప్రకటించి రాయలసీమ జిల్లాల బెస్తలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, అలా చేయని యెడల రాయలసీమ వ్యాపితంగా ఉద్యమం తీసుకొస్తామని, ఒక ప్రకటనలో బెస్త కార్పోరేషన్ మాజీ డైరెక్టర్, బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి.రమణ డిమాండ్ చేయడం జరిగింది.

# కంది పంటకు వ్యాపిస్తున్న పురుగుతో జాగ్రత్త

### - వెంకటాపురంలో వ్యవసాయ క్షేత్రంలో ఎమ్మెల్యే పరిటాల సునీత



కందిపంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త** రాప్తాడు నియోజకవర్గంలో కందిపంటకు ప్రమాదకర పురుగు వ్యాపించిందని, దీనివలన పంట దెబ్బతింటుందని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామ సమీపంలోని సొంత వ్యవసాయ క్షేత్రంలో సాగు చేస్తున్న కందిపంటను వ్యవసాయశాఖ అధికారులతోకలిసి ఆమె పరిశీలించా రు. అసలు కందిపంటకు ఏ పురుగు ఆశించింది. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది ఆరా తీశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ.. కంది పంటకు ప్రస్తుతం మరూక అనే మచ్చల పురుగు వ్యాపిస్తుందని దీనివలన పంట దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీనికి సకాలంలో ఎమామెక్టిన్ బెంజోట్ ఒక లీటర్ నీటికి ఒకగ్రామ్, డెల్టా మెత్రిమ్ ఒక లీటర్ నీటికి ఒక ఎంఎల్ మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. మరోవైపు పరిటాలసునీత మాట్లాడుతూ.. రాప్తాడు నియోజక వర్గంలో 25వేలఎకరాలవరకు కందిపంట సాగుచేశారని, పురుగు విషయం లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శస్త్ర వేత్తలు ఎప్పటికప్పుడు పొలాలను పరిశీలించి, రైతులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో పురుగు నివారణకు రైతులు ఇష్టం వచ్చిన మందులతో పిచికారి చేసి మరింత నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అధికారులు సకాలంలో తగిన సూచనలు చేయాలని ఆమె ఆదేశించారు.

# పాలపండుగ కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి

**గుడిబండ, నవంబర్ 9 ప్రభాతవార్త**



పాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న రఘువీరారెడ్డి

గుడిబండ మండల పరిధిలోని సింగేపల్లి గ్రామంలో యాదవ కులస్తులు నిర్వహించిన శ్రీ శివచిత్రలింగేశ్వర స్వామి పాలపూజోత్స వ కార్యక్రమంలో సిడబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘు వీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు భక్తి శ్రద్ధలతో భక్తి భావం ఏర్పరచు కొని స్వామివారి కృప కు పాత్రులు కావాలని, అలాగే దేశంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండి సకాలంలో వర్షాలు పడి పాడిపంటలు పొంగిపొర్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూదిపల్లి నాగభూషణ్, మాజీ ఎంపిపి ఎల్.కె.నరసింహప్ప,మాజీ ఎంపిటిసి నరసయ్య, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, దుమానప్ప, రాజన్న, శివన్న, శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాదవ కులస్తులు పాల్గొన్నారు.

# కడప రీజినల్ ఛైర్మెన్‌గా పూల నాగరాజు నియామకం



సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న పూలనాగరాజు

**రాయదుర్గం, నవంబర్ 09 ప్రభాతవార్త:** రాయదుర్గం నియోజకవర్గం టిడిపి నేత పూల నాగరాజు కు ఏపిఎస్ఆర్టీసి కడప రీజినల్ ఛైర్మెన్ పధవి వరించింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నామినేటెడ్ పధవుల రెండో జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. అందులో కడప రీజినల్ ఛైర్మెన్‌గా పూల నాగరాజును నియమిస్తూ ఉత్తర్వులు జారిచేశారు. నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల పరిధిలోని కలుగోడు గ్రామానికి చెందిన పూల నాగరాజు టిడిపి పార్టీలో ఎన్నో సేవలు అందిం చారు. అనంతపురం జిల్లాజడ్పిఛైర్మెన్‌గాను మరియు టిడిపి వాల్మీకి సాధికార సమితి రాష్ట్రకన్వీనర్‌గా, ఎన్నికల సమయంలో సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్‌గా ఆయనపనిచేశారు. వాల్మీకిసామాజికవర్గానికి చెందిన పూల నాగరాజుకు కడప ఆర్టీసి రీజినల్ ఛైర్మెన్ పధవి ఇవ్వడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. తెలుగుదేశం పార్టీ విధేయుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం పార్టీఅధిష్టానుసారం పనిచేసిన తనకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పధవిని అప్పగించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# జేఎన్‌టియుఏ అభివృద్ధికి సహకారం అందిస్తాం..

### - మాజీ డిఆర్‌డిఓ ఛైర్మన్ డా.సతీష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, నవంబర్ 9 ప్రభాతవార్త** జేఎన్‌టియుఏ అభివృద్ధికి డిఆర్‌డిఓ ద్వారా సహకారాన్ని అందిస్తామని సైంటిఫిక్ అడ్వైజర్ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, మాజీ డిఆర్‌డిఓ ఛైర్మన్ డా.సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. జేఎన్‌టియుఏను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్‌రావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. రీ సెర్చ్ ప్రాజెక్టులకు, కాన్ఫరెన్స్‌లు నిర్వహించడానికి డిఆర్‌డిఓ ద్వారా సహకారం అందిస్తామన్నారు. ప్రధానంగా లేజర్స్ ఇమేజ్ ప్రాసెసింగ్ సైబర్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి అంశాలపై గెస్ట్ లెక్చర్‌ను, ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డిఆర్‌డిఓ ఎటువంటి సపోర్టు అయినా అందించడానికి సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. విసి సుదర్శన్‌రావు మాట్లాడుతూ.. జేఎన్‌టియుఏ అభివృద్ధిలో పూర్వపు విద్యార్థుల సహకారం ఎంతో ఉందన్నారు. రీసెర్చ్ ప్రాజెక్టులు రావడానికి డాక్టర్ షతీష్‌రెడ్డి సలహాలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డిని విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్‌తో కలిసి సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, విసి ఓఎస్‌డి దేవన్నతోపాటు పలువురు ఆచార్యులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అహుడా ఛైర్మన్ టిసి వరుణ్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు

### - కష్టానికి తగ్గ గుర్తింపు దక్కిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
### - అహుడాకు వన్నె తీసుకుని రావాలని ఆకాంక్ష
### - ఆర్టీసి రీజనల్ ఛైర్మన్ పర్సన్ పూల నాగరాజుకు కూడా దగ్గుపాటి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం అర్బన్, నవంబర్ 9 ప్రభాతవార్త** అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ స్థానాన్ని దక్కించుకున్న టిసి వరుణ్‌కు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం కూటమి ప్రభుత్వం ఏపిలో 59 మందికి నామినేటెడ్ పదవులను ప్రకటించింది. ఇందులో భాగంగానే అనంతపురం జిల్లా అధ్యక్షుడు టిసి వరున్‌కు అహుడా ఛైర్మన్ పదవి దక్కింది. దీనిపై అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా వైసిపి ప్రభుత్వంపై అనేక పోరాటాలు చేస్తూ.. ప్రజల పక్షాన నిలబడిన వరుణ్‌కు మంచి గుర్తింపు దక్కిందన్నారు. ఆయన ఎన్నికల్లో కూడా తన గెలుపుకు ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. మంచి మనిషి, ప్రజల పక్షాన నిలబడే తత్వం ఉన్న వరుణ్ అహుడా పదవికి వన్నెతెచ్చే విధంగా పని చేస్తారని దగ్గుపాటి ఆకాంక్షించారు. మరోవైపు రాయదుర్గం ప్రాంతానికి చెందిన జడ్పి మాజీ ఛైర్మన్ పూల నాగరాజుకు ఆర్టీసి రీజనల్ ఛైర్‌పర్సన్ పదవి రావడంపై దగ్గుపాటి సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పని చేస్తున్న పూల నాగరాజు సేవల్లి ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి, ఈ పదవి ఇచ్చారన్నారు. ఆయన ఆర్టిసికి మెరుగైన సేవలు అందిస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్దపీట

### - పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్,




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**కదిరి, నవంబర్ 9 ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ.. కదిరి ఏరియా ప్రభుత్వాసుపత్రికి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పేద ప్రజలు వస్తుంటారని, వీరికి మెరుగైన వైద్య సేవలు అందించి పేదల మన్ననలు పొందాలని కోరారు. పేద ప్రజలకు వైద్యం అందించడం లో నిర్లక్ష్యం వహించ వద్దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి కోసం మనమంతా కలిసి కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుష్‌మాన్‌భారత్ పేరుతో మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పిస్తోందని, ప్రజలకు వైద్యం అందించడంలో వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారధి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హుస్సేన్, సభ్యులు డాక్టర్ శంకరయ్య, ఆసుపత్రి సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఎన్డీయే కూటమి నాయకులు పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్‌లు పాల్గొన్నారు.

# 18న వ్యక్తిగత అర్జీల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్




కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** గ్రామ సచివాలయాల వద్ద భారత కమ్యునిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 18న వ్యక్తిగత అర్జీల సమర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్రకార్యదర్శి వర్గ సబ్యులు డి.జగదీష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా 18న నిర్వహించే అర్జీల కార్యక్రమాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సబ్యులు డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర ఇశ బి.కేశవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ.. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదల నివాసానికి ఏ మాత్రం సరిపోదని భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు)లు ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతరు చేయకుండా నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందని తెలిపారు. కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి 11న జరిగే అసెంబ్లీ బడ్జెట్‌లో విద్యుత్ చార్జీలను పెంచడం లేదని రద్దు చేస్తున్నట్లు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, నగర సహాయ కార్యదర ఇశ అ లిపిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళ్లాయిస్వామి, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఎం సూర్యఘర్ పథకం అమలులో అనంత జిల్లాను దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాలి




హాజరైన అధికారులు, కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న దృశ్యం

**మొదటిపేజి తరవాయి...** తగ్గించుకోవాలన్నారు. అనంతపురం జిల్లాలో వర్షపాతం, మేఘాలు తక్కువని ఎండ విపరీతంగా వుంటుందని ఈ ప్రయోజనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఆగస్టు 6న జరిగిన కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి పిఎం సూర్యఘర్ గురించి చెప్పారని, జిల్లాలో సూర్యరశ్మి కిరణశక్తిని సోలార్ శక్తిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకం అమలులో రాష్ట్రంలోనే జిల్లాను మొట్టమొదటి స్థానంలో నిలపాలని, దేశంలో కూడా నెంబర్-1 స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేయాలన్నారు. అధికారులు, బ్యాంకర్లు, విద్యుత్ వినియోగదారులు ఈ పథకం అమలులో ఎంతో ముఖ్యమని, నగరంలో మూడు లక్షల జనాభా వుంటే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, 32 మండలాల్లో అన్ని చోట్ల ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్ నిర్మించుకోవాలని, ఇందుకు ప్రతి ఒక్కరికి అవకాశం వుందని జిల్లాలో క్యాంపెయిన్ మోడ్‌లో ఈ పథకాన్ని సంపూర్ణంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలను సంతృప్తికర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పథకాల ద్వారా లబ్దిదారులు లాభాలు పొందాలంటే అధికారులు, బ్యాంకర్లు కమ్యూనికేషన్ నైపుణ్యాలు కలిగి వుండాలని, 100 శాతం పథకాల లబ్ది ప్రతి ఒక్కరికి చేకూర్చాలన్నారు. జిల్లాలో పవన్‌గ్రిడ్, సోలార్ పార్క్‌లు రాబోతున్నాయన్నారు. జిల్లాలో రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అందులో జిల్లాలో పడిన ప్రతి చుక్క నీరు అక్కడే ఇంకిపోయేలా చూడాలని, జిల్లాపై పడ్డ ప్రతి సూర్యకిరణాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పిఎం సూర్యఘర్ మేళా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అన్ని వివరాలు తెలుసుకోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు శాలువా కప్పి గౌతమ బుద్ధుని విగ్రహాన్ని అందచేసి ఎస్ఇలు, అధికారులు సన్మానించారు. అక్కడే ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్‌టాప్ కౌంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సంపత్‌కుమార్, ట్రాన్స్‌కో ఎస్ఇ వరప్రసాద్, ఈఈలు జెవి రమేష్, రాజశేఖర్, శేషాద్రి శేఖర్, ప్రసాద్, బ్యాంకర్లు, విద్యుత్, ట్రాన్స్‌కో అధికారులు, సిబ్బంది, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.